మౌలిక వసతుల కల్పనకు కృషి



సమస్యలను పరిశీలిస్తున్న మొద్దు లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేజ్–2లోని వివిధ సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లడంతో మంగళవారం ఆయన స్థానికులతో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్నామని, కొందరు గేదెల షెడ్డు నిర్వాహకులు వ్యర్థాలను రోడ్డుపై వదులుతుండటంతో దుర్వాసనతో ఇబ్బంది పడాల్సి వస్తుందని కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో నూతన డ్రైనేజీ, రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్పొరేటర్ వెంట శివ ముదిరాజ్, జలందర్‌రెడ్డి, సాయిరెడ్డి, భూపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహ రెడ్డి, మహిపాల్‌రెడ్డిదున్నారు.

జల సంరక్షణ అందరి బాధ్యత



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఎల్‌బీనగర్: ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలు పెరుగుదలకు అవకాశం ఉంటుందని కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు కృష్ణాదిశేషు అన్నారు. జల సంరక్షణ అవగాహన కార్యక్రమంలో భాగంగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కేడీ నగర్‌లో మంగళవారం జల సంరక్షణ ప్రచార రథాన్ని ఆయన ప్రారంభించారు. నీటి కొరతతో ప్రజలు నిత్యం ఇబ్బంది పడుతున్నారని, నీటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సురేందర్, నాయకులు అచ్చుత్‌రావు, శివనాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సీపీఎం నాయకురాలు అమృతమ్మ మృతి



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

దిల్‌సుఖ్‌నగర్: సీపీఎం పార్టీ నాయకురాలు రాయబండి అమృతమ్మ అనారోగ్యంతో సోమవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రమోహన్, నాయకులు కీసరి నర్సిరెడ్డి ఇతర నాయకులు ఆమె పార్థివదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అమృతమ్మ ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేశారని గుర్తు చేశారు. అమృతమ్మ చివరి ఊపిరి వరకు పార్టీ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడ్డారన్నారు. వెంకన్న, వీరయ్య, మనోహర్, శ్రీను, గోపీనాయక్, వీరయ్య, ఎల్లయ్య, సంధ్య, పద్మ, జంగయ్య, రామాచారి, కనకయ్య నివాళులర్పించారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమోటా రూ.63, వంకాయ రూ.35, బెండ రూ.40, పచ్చిమిర్చి రూ.28, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.45, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.21, క్యారెట్ రూ.40, దొండ రూ.47, ఆలుగడ్డ రూ.37, ఉల్లిగడ్డ రూ.45, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.28, సొరకాయ రూ19, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.55, అర్వి రూ.37, మునగ రూ.75, చిలుకడ దుంప రూ.55, బీట్‌రూట్ రూ.25, కీర రూ.22, బీన్స్ రూ.90, క్యాప్సికమ్ రూ.70. ఈ ధరలు ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

బీజేపీతోనే దేశాభివృద్ధి

ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: దేశం మరింత అభివృద్ధి సాధించాలంటే బీజేపీతో సాధ్యమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్‌కేపురం డివిజన్‌లో మంగళవారం కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డితో ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ కులమతాలు మధ్య చిచ్చుపెట్టి ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. మైనారిటీలకు ఆదుకుంది మోదీ.. వారిని వాడుకుంది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆర్‌కేపురంలో పార్టీ సభ్యత్వం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ధీరజ్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, జంగయ్యయాదవ్, అరుణ, సంతోష్, రాములు యాదవ్, రమేష్, శ్రీనివాస్, సుమ, భవాని పాల్గొన్నారు.

బాలాపూర్ డీఐకి వీడ్కోలు

పహాడీషరీఫ్: బాలాపూర్ పోలీస్‌స్టేషన్ డీఐ(డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్) మధుకు మంగళవారం పోలీసులు ఘనంగా వీడ్కోలు పలికారు. మంచాల పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా మధు బదిలీకావడంతో మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంతారెడ్డి, బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ టి.భూపతి, ఇతర అధికారులు ఆయనను పూలమాలలతో సన్మానించి పూలు చల్లుతూ వీడ్కోలు తెలిపారు.

దుర్గమ్మ దర్శనం..
ఉప్పొంగిన భక్తిభావం

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లోని మండపాల్లో కొలువైన అమ్మవార్లు రోజుకో రూపంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. అమ్మవారి మండపాలకు భక్తుల రాకతో ఆయా ప్రాంతాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటున్నాయి.
- ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



మలక్‌పేట హరిహర క్షేత్రంలో..



కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామివారి ఆలయ ప్రాంగణంలో..



వాగామ్రి దుర్గామాత పూజలో చైర్మన్ కాళె అశోక్



శ్రీమహాలక్ష్మిదేవి అలంకరణలో జయదుర్గా మాతా



ఆర్‌కేపురం శ్రీ ప్రత్యంగిరా దేవి దేవాలయంలో శ్రీమహా సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు



కాత్యాయని మహాలక్ష్మి అలంకరణలో మన్సూరాబాద్ పోచమ్మదేవి



మహాలక్ష్మి అలంకరణలో దుర్గామాత



శ్రీమహాలక్ష్మిగా విజయదుర్గామాత



మాతామైదాన్‌లో అమ్మవారికి పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు



వేంకటేశ్వర కాలనీలో..



కృష్ణ నగర్ జైమాతాదీ ఆధ్వర్యంలో..



వనస్థలిపురం ప్రశాంతనగర్‌కాలనీలోని కనకదుర్గాదేవికి పూజలు నిర్వహించిన మాజీ స్పీకర్ మధుసూదనాచారి



వనస్థలిపురంలో దుర్గా భవానీ వీ–4 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



నాగోలు శ్రీసాయినగర్‌కాలనీలోని దుర్గామాత ఆలయంలో సామూహిక కుంకుమార్చన



కొత్తపేటలో అమ్మవారి పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా



అమ్మవారి పూజలో పాల్గొన్న శ్రీనివాస్‌గుప్తా, నరేందర్‌గౌడ్



కర్మన్‌ఘాట్ శుభోదయ కాలనీలోని అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

బాధ్యతల స్వీకరణ



వెంకటేశ్వరరావు

చైతన్యపురి: చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటేశ్వర రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన జి.వెంకటేశ్వర్లు కుషాయిగూడ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడతామని, డ్రగ్స్ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూస్తామన్నారు.

వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్‌గా..



శ్రీనివాసరావు

హస్తినాపురం: వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధుల నిర్వర్తించిన అశోక్‌రెడ్డి సైబర్ క్రైం పీఎస్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు. దసరా సందర్భంగా ఊరికెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలన్నారు.

నాగోలు ఇన్‌స్పెక్టర్ బదిలీ

నాగోలు: నాగోలు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుధీర్‌కృష్ణ బదిలీ అయ్యారు. ఉప్పల్ ట్రాఫిక్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సూర్య నాయక్‌ను నాగోలు స్టేషన్‌ను బదిలీ చేస్తూ మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. నాగోలు పోలీస్ స్టేషన్ పనిచేసిన సుధీర్‌కృష్ణ రాచకొండ సైబర్ క్రైమ్‌కు వెళ్లారు. నాగోలు స్టేషన్‌లో ఏడాదిలో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



నాగోలు: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల పింఛన్ రూ.4016 నుంచి రూ.6000 పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, కోర్ కమిటీ చైర్మన్ గోపాల్‌రావు, వైస్ చైర్మన్ అందె రాంబాబు డిమాండ్ చేశారు. పింఛన్ల పెంపునకు మంగళవారం నాగోలు డివిజన్ జైపురికాలనీలో నిర్వహించిన వికలాంగుల హక్కుల పోరాట సమితి అత్యవసర కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. దివ్యాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, వికలాంగుల హక్కుల చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సుజాత సూర్య వంశీ, పంతగి మంగమ్మ, దరగొని వెంకటమ్మ, నగేష్, తాళ్లపల్లి కుమార్, నాగరాజు, నర్సింహా పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



శేషగిరిరావును సన్మానిస్తున్న వైఎస్‌ఆర్ మూర్తి

సైదాబాద్: సైబర్ మోసాల పట్ల సీనియర్ సిటిజన్స్ అప్రమత్తంగా ఉండాలని హెల్ప్ ఏజ్ ఇండియా అసిస్టెంట్ డైరెక్టర్ శ్యామ్ సూచించారు. ఇంటర్ నేషనల్ ఎల్డర్స్ డే పురస్కరించుకొని మంగళవారం ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలోని వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో సీనియర్ సిటిజన్ సర్వీస్ ట్రస్ట్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని సీనియర్ సిటిజన్స్‌కు పలు సూచనలు చేశారు. సీనియర్ సిటిజన్స్ తమ బ్యాంక్ ఖాతాల వివరాల గోప్యతను పాటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వృద్ధులకు రూ.5 లక్షల ఇన్సూరెన్ పథకాన్ని అమలు చేయడం పట్ల వేంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వైఎస్‌ఆర్ మూర్తి హర్షం వ్యక్తం చేశారు. తమ సర్వీస్ ట్రస్ట్ ద్వారా గత నాలుగు సంవత్సరాలుగా సీనియర్ సిటిజన్స్‌కు చేస్తున్న సేవలను ఆయన వివరించారు. అనంతరం పలువురు సీనియర్ సిటిజన్స్‌కు వీల్‌ఛైర్స్, హ్యాండ్ స్టిక్స్ అందజేశారు. ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్న సభ్యులు టీవీ సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ శేషగిరిరావును సన్మానించారు.

ఇతరుల ఐడీ ప్రూఫ్‌తో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు

మలక్‌పేట: ఇతరుల ఐడీ ప్రూఫ్‌లతో ఫైనాన్స్ సంస్థల ద్వారా టీవీఎస్ ఐక్యూబ్ ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న ముఠాను సౌత్‌ఈస్ట్ టాస్క్‌ఫోర్స్, మలక్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.44.80 లక్షల విలువైన ఎలక్ట్రిక్ వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కేఎస్ ప్రసాద్ వర్మ తెలిపిన వివరాలు..డబీర్‌పురాకు చెందిన మీర్జా బకర్ అలీబేగ్, బహదూర్ పుర, ప్రిన్స్ కాలనీకి చెందిన సయ్యద్ తన్వీర్ హుస్సేన్ రజ్వీ, జాఫర్ ముస్వీ అలియాస్ పిట్టు కలిసి సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు, అమ్మకం వ్యాపారం చేసేవారు. వీరికి నష్టాలు రావడంతో కొత్త వ్యాపారాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మలక్‌పేటకు చెందిన వ్యాపారి సచిన్‌తో వీరికి పరిచయం ఏర్పడింది. వీరంతా కలిసి నిరాక్ష్యరాస్యులు, అమాయకులైన వారిని మభ్య పెట్టి వారి ఐడీ ప్రూఫ్‌ల ద్వారా ఫైనాన్స్‌పై టీవీఎస్ ఐక్యూబ్ ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయడానికి ప్రణాళిక రూపొందించారు. ఈ మేరకు ఎల్‌అండ్‌టీ ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్, టీవీఎస్ క్రెడిట్ సర్వీసెస్ లిమిటెడ్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, కొటక్ మహేంద్ర ప్రైమ్ లిమిటెడ్‌ల ద్వారా 27 టీవీఎస్ ఐ క్యూబ్ బైకు, ఒక సుజుకీ బర్గ్‌మ్యాన్ వాహనాలను కొనుగోలు చేశారు. ఫైనాన్స్ కంపెనీలు వాహనాలు స్వాధీనం చేసుకున్నాయని, ఫైనాన్స్ క్లియర్ కాగానే వాహనాలు వారి పేరుపై బదిలీ చేస్తారని చెప్పి ఇతరులకు అధిక ధరలకు విక్రయించారు. ఆరు నెలల తర్వాత ప్రభుత్వ సబ్సిడీలు అసలు వాహన యజమానుల బ్యాంకు ఖాతాలకు జమ కాగానే వాటిని నొక్కేశారు. వాహనాలు కొన్నవారిని మోసం చేశారు. దీంతో విషయం బయటపడింది. ఈమేరకు మీర్జా బకర్ అలీబేగ్, సయ్యద్ తన్వీర్ హుస్సేన్ రజ్వీ, సచిన్‌లను అరెస్ట్ చేయగా, జాఫర్ అలీ ముస్వీ పరారీలో ఉన్నాడు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రిక్ వాహనాలు

వైద్య విధానాల అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న డాక్టర్ ప్రసాద్

సైదాబాద్: ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, సిద్ధ వైద్య విధానాల సాహిత్య పరిశోధనలను సమన్వయం చేయడం, వాటిని అభివృద్ధి పరచడానికి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ సంస్థ కృషి చేస్తోందని సంస్థ ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ జీపీ ప్రసాద్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ 100 రోజుల పాలన పురస్కరించుకొని మంగళవారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సంస్థ సాధించిన విజయాలను వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి ఫండమెంటల్ అండ్ లిటరరి రీసెర్చ్ ఇన్ ట్రెడిషనల్ మెడిసిన్‌కు సహకార కేంద్రంగా తమ సంస్థ నాలుగు సంవత్సరాల గుర్తింపును పొందిందన్నారు. రాజస్థాన్‌లోని 90 మంది ఆయుర్వేద వైద్యులకు పరంపరిక వైద్య విధానానికి చెందిన కోర్సుపై తాము అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. రాయ్‌పూర్, చత్తీస్‌ఘడ్ ఆయుర్వేద కళాశాలతో రాతప్రతుల డిజిటలీకరణపై అవగాహన ఒప్పందం చేసుకున్నామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో సంస్థ అధికారులు డాక్టర్ శ్రీదేవి, టి.సాకేత్రం, సంతోష్, బిశ్వరంజన్‌దాస్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదకరం

మలక్‌పేట: రాంగ్‌రూట్ డ్రైవింగ్‌తో ప్రమాదకరమని రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్ రాజు అన్నారు. హైదరాబాద్ కమిషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ అడిషనల్ సి.పి విశ్వప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం మలక్‌పేటలోని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శంకర్ రాజు మాట్లాడుతూ.. రాంగ్ రూట్ డ్రైవింగ్‌తో ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 2,97,000 కేసులు నమోదయ్యాయని ఓ వ్యక్తి మరణించగా, 128 మంది గాయపడ్డారన్నారు. గతేడాది ఎనిమిది మంది మరణించగా, 150 మంది గాయపడ్డారన్నారు. అత్యవసర పరిస్థితుల సాకుతో, దూరం తగ్గించుకోవడానికి రాంగ్ రూట్‌లో వెళ్తున్నారని, ఇది వారితో పాటు ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా లైసెన్స్ తీసుకోవాలన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు



తిరువీధి ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించారు. మంగళవారం సువర్ణ పుష్పార్చన, బాల భోగ నివేదన, ఉత్సవ మూర్తులకు అభిషేకం, నవగ్రహ హోమం, హనుమత్ వాహనంపై తిరువీధి ఉత్సవం, శ్రీవారి కల్యాణ మహోత్సవం, అన్నప్రసాద వితరణ, గరుఢ వాహనంపై తిరువీధి ఉత్సవం, బ్రహ్మశ్రీ పశర్ల పాటి శ్రీనివాస బంగారయ్యశర్మచే గోవిందం భజే ప్రవచన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, వైస్ చైర్మన్లు జగదీశ్ కుమార్, పాపారావు, సత్తయ్య, కోశాధికారి శ్రీధర్, సభ్యులు శ్యామల, రామలక్ష్మి, సాంబశివరావు, సునీల్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, రమేష్‌బాబు, అశోక్‌కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, జయ సూర్య, అనూప్‌కుమార్ పాల్గొన్నారు.

జనప్రియ హోమ్స్‌లో..

చింతలకుంట జనప్రియహోమ్స్‌లోని గోదా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అంకురార్పణ తదితర పూజాది కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ పీ.వీ.నర్సింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కే.మహేష్‌బాబు, భక్తులు పాల్గొన్నారు.